# అపాలజీ

## పాలగిరి. వేణు

జనంతో క్రిక్కిరిసి వుంది ఆ హోటల్

కస్టమర్ల ఆర్డర్లు సర్వర్ల కేకలు, క్లీనర్ల హడావిడి అంతా కోలాహలంగా వుంది

ఆ మూలనున్న 'టేబిల్' క్లీనవుతూనే ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళు కూర్చున్నారు రెండు దోశెలు చెప్పారు రెండు నిముషాల్లో దోశెలు వచ్చాయి

పిచ్చాపాటి మాట్లాడుకుంటూ యింకో ఐదు నిముషాల్లో దోశెల్ని ముగించి కాఫీ చెప్పారు అందులో ఓ కుర్రాడు చేయి కడుక్కునేందుకు 'వాష్ బేసిన్' దగ్గరకెళ్ళి చేయి శుభ్రం చేసుకుని కర్చీప్'తో చేయి తుడుచుకుంటూ వచ్చి తన కుర్చీలో కూర్చున్నాడు 'కర్చీప్' అతడి చేతిలో నుండి జారి నేలమీద పడింది అది ఆ కుర్రాడు గమనించలేదు

కాఫీలతో బాటు 'ట్రే లో ప్రక్క టేబుల్ వాళ్లకు గారెలు యిడ్లీలు తెచ్చాడు సర్వర్ 'సర్వర్ కుడికాలు 'కర్చీప్ మీద పడింది పొరపాటున అప్పుడే తన కర్చీప్ మీద సర్వర్ కాలు పడడం చూశాడు ఆ కాలేజ కుర్రాడు

కళ్లు కనపట్టం లేదా?

ఆ సర్వర్ వినలేదు అతడు వినే అవకాశం కూడ లేదు అంత బిజీగా వున్నాడు

ఆ కుర్రాళ్ళు టేబిల్ మీద కాపీ కప్పులు వుంచారు నెమ్మదిగా

నిన్నే అడుగుతూంట? ఆ కర్చీఫ్ కుర్రాడు గట్టిగా అన్నాడు సర్వర్‌వైపు

ఏమయిందండీ? ఎంతో సహనంగా వినయంగా అడిగాడు సర్వర్

నా కర్చీప్‌ను కాళ్లతో తొక్కావ్ యిదిగో యిక్కడుంది చూడు !

పొరపాటయింది సార్! నేను చూడలేదు అంటూ ఆ సర్వర్ వంగి 'కర్చీప్ ను నేల మీద నుండి అందుకుని టేబిల్ మీద వుంచాడు

కళ్ళు నెత్తి మీద ఉన్నట్టున్నాయి గురుడికి కర్చీఫ్ తొక్కుతూనే తెలియక తొక్కానంటున్నాడు

ఒళ్ళు బలిసినట్టుంది వెదవకు కళ్ళెక్కడ కనపడతాయి వీపు మీద రెండు గుద్దులు పడితేగాని పొగరు తగ్గదు

వీళ్లకి టిప్స్ ఇస్తుంటే ఒళ్ళు బలవకేం చేస్తుంది?

ఆ సర్వర్ తలెత్తి ఆ కుర్రాళ్ల వైపు చూశాడు ఆ కళ్లల్లో రక్తం కదులుతున్నట్టు, మనిషిలో కోపం రగిల్చిన ఆవేశంతో వుడుకుతున్నట్టుంది

చూడు ఎలా చూస్తున్నాడో? ఏం సర్వారావూ? కోపమొచ్చిందా? ఎగసెక్కంగా అన్నాడు కర్చీప్ కుర్రాడు

ఆ సర్వర్ ఏమీ మాట్లాడలేదు మౌనంగా ప్రక్క టేబిల్ వాళ్లకు పచ్చడి సాంబారూ కావాలంటే తెచ్చి పెట్టాడు గుండెల్లో రగులుతున్న ఆవేశం తన ఉద్యోగ నిర్వహణలో ఆవిరి అయిపోయింది యింతలో

బిల్' తెచ్చి పెట్టాడు ఆ కుర్రాళ్ల ముందు

బిల్‌కు సరిపడా డబ్బు టిప్స్ కు బదులుగా కాలి క్రింద పడి నలిగిన 'కర్చీఫ్ ను ఆ ప్లేట్లో వదిలి అక్కణ్ణుంచి లేస్తూ చూడు బుజ్జీ! ఇంకోసారి యిలా చేశావంటే పళ్లూడగొట్టి చెవులు మెలేసి తోలు దీస్తాం ఏమనుకున్నావో' జాగ్రత అంటూ కదిలారు ఆ కుర్రాళ్ళు

మానర్‌లెస్ ఫెలోస్ అంటూ ఆ సర్వర్ తనలో తానే గొణుక్కున్నాడు ఆ గొణుగుడు ఏమిటో ఆ కుర్రాళ్లకు స్పష్టంగా వినపడింది ఆ కుర్రాళ్ళు ఇద్దరూ ఒక్కసారిగా వెనక్కి తిరిగారు కర్చీఫ్ కుర్రాడు సర్వర్ షర్టుకాలర్ని పట్టుకుని ముందుకు లాగాడు కోపంతో సర్వర్ చేతిలో వున్న గాజు గ్లాసులు జారికింద పడి ముక్కలయ్యాయి ఇంకో కుర్రాడు సర్వర్ మీదకు చేయి లేవనెత్తుతూంటే యింకో సర్వర్ వచ్చి అతణ్ణి పట్టుకున్నాడు కుర్రాడు సర్వర్ మీదకు రాబోతుంటే హోటల్ ప్రొప్రయిటర్ రాఘవరావు కౌంటర్ దగ్గర్నుండి పరుగులాంటి నడకతో వచ్చి వాళ్ల మధ్యన పడ్డాడు ఆ సర్వర్‌కు తోటి సర్వర్లు వత్తాసు పలికేసరికి, ఆ కుర్రాళ్ళు కొంచెం తగ్గారు మిగతాజనం కూడ కుర్రాళ్లదే తప్పన్నట్టుగా మాట్లాడేసరికీ ఆ కుర్రాళ్ళు వేగంగా వెనక్కి తిరిగి సర్వర్లను బండ బూతులతో తిడతూ హోటల్ నుండి వెళ్ళిపోయారు

రాఘవరావు సర్వర్లను తిట్టిపోశాడు 'కస్టమర్లతో మర్యాదగా మసలకపోతే ఉద్యోగాల్ని పీకేస్తానని మరోసారి హెచ్చరించాడు

హోటల్ లో కొంచెం రష్ తగ్గింది దాంతోబాటు కొంత వెసులుబాటు దొరికింది రాఘవ రావుకు మురళీని పిలిపించాడు

ఏం జరిగింది? మురళీ! ఆప్యాయత పుట్టి పడుతూంది రాఘవరావు మాటల్లో

జరిగింది చెప్పాడు తన తప్పు లేనట్టు అంతా ఆ కాలేజీ కుర్రాళ్ళు తనను ఏడిపించారని ఉడికించారని మానర్‌లెస్ ఫెలోస్ అని తను అనడంలో ఏమి పొరపాటు లేదని మురళి చెప్పాడు

అలా నోరు జారకూడదని ఇంకోసారి నోటిని అలా కట్టేయకపోతే బా వుండదని హెచ్చరిక చేశాడు రాఘవరావు

మురళిలో ఆ కాలేజీ కుర్రాళ్ల ప్రవర్తన గుండెల్లో మంట రగిలిస్తోంది అయినా ఆవేశం మంచిది కాదని, తనకు తానే నచ్చ చెప్పుకున్నాడు ఇంకో పది నిముషాలు గడిచాయి ఉన్నట్టుండి హోటల్ ముందు పెద్ద గుంపు కనపడింది ఓ ఇరవై మంది కాలేజీ విద్యార్థులు వున్నారు వారి చేతుల్లో లాఠీ కర్రలున్నాయి ఇందాకటి కర్చీప్ కుర్రాడు అతడి మిత్రుడు గుంపు వెనగ్గా నిలబడ వున్నారు అందరూ వీరావేశంతో వూగిపోతున్నారు

ఇప్పుడు రండిరా కొడుకుల్లారా! ఒకొక్కణ్ణి సరికిపారేస్తాం ఏమనుకున్నారో? ఊ! రడి అంటూ ఓ విద్యార్థి పిచ్చిగా బూతులు మాట్లాడుతూ 'కౌంటర్' మీదున్న రాఘవరావు వైపు పరిగెత్తాడు

హోటల్ లో వున్న పలచటి జనం బయటకు జారుకున్నారు విద్యార్థుల్లో ఉద్రేకం పెట్రేగిపోతోంది తలా ఒక బూతును వదులుతున్నారు

రాఘవరావు కౌంటర్ విడిచి, విద్యార్థులకు రెండు చేతులెత్తి నమస్కారం చేస్తూ బాబూ! క్షమించండి పొరపాటయింది ఇంకోసారి జరగదని ప్రమాణం చేసి చెప్తున్నాను అంటూ భయంగా వణికిపోతున్నాడు

ప్రమాణాలూ, గిమాణాలూ, నైజాంతా! ఆ నా-కొడుకుల్ని రానీండి తాడో పేడో తేలిపోవాలి

ఒరేయ్! కుర్చీలు, టేబిళ్ళు అద్దాల బీరువాలు లైట్లు ఊ! కానీయండి'

బాబ్బాబు! అంత పని చేయకండి మీ చేతులు పట్టుకుంటాను మీరేం చెప్తే అది చేస్తాను హోటల్ని మాత్రం ధ్వంసం చేయకండి అంటూ ఆ కుర్రాళ్లను మరింత ప్రాధేయపడ్డాడు రాఘవరావు

హోటల్లో ఏ సామాను మీద కుర్రాళ్ళు చేయి పడ్డా దాన్ని ఎదుర్కొనేందుకు సర్వర్లు, క్లీనర్లు

కిచన్‌లోని కత్తులు, పెద్ద పెద్ద గరిటెలు కాలుతున్న కొరివి కట్టెలతో తయారుగా వున్నారు కాని వాళ్ళు మాత్రం బయటికి రాలేదు లోపలే వుండిపోయారు విద్యార్థుల కదలికలను గమనిస్తూ

వీదిలో హోటల్ ముందు జనం బాగా ప్రోగయ్యారు ఏ నిముషంలో విద్వంసక కాండ మొదలవుతుందో దాని పరిణామాలేంటో వూహిస్తూ మాట్లాడుకుంటున్నారే తప్ప యీ మారణ హోమాన్ని ఆపుదామనే వుద్దేశం ఎవరికీ లేదు అదో తమాషాగా వుంది వాళ్ళకు

ఆ హోటల్ ప్రక్క నుండీ ఎఱువుల వ్యాపారి మాధవరెడ్డి బియ్యం వ్యాపారి సులేమాన్‌ఖాన్ ముందుకొచ్చి విద్యార్థుల ముందు నిలబడి అసలు సంగతేమిటని ఆవేశాన్ని తగ్గించుకుని ఆలోచనలతో ప్రవర్తించమని హితవు చెప్పారు వాళ్ళకు మరి కొందరు తోడై ఆ భయంకర పరిస్థితిని అదుపు చేశారు

మానర్‌లెస్ ఫెలోస్, బ్రూట్స్ అని ఓ ఆఫ్ట్రాల్ సర్వర్ మా కాలేజీ విద్యార్థుల్ని తిట్టాడని, దాంతోబాటు హోటల్‌లో వుండే సర్వర్లందరూ ఆ విద్యార్థుల్ని కొట్టడానికి మీదకు వచ్చారని, వాళ్ళకు బుద్ధి చెప్పడానికి వచ్చామని, ఈసారి కాళ్ళు చేతులు విరగ్గొడితేగాని 'కస్టమర్ల'పై దుడుకుగా ప్రవర్తించరని, విద్యార్థులంటే అల్లాటప్పాగాళ్ళు కాదని ఋజువు చేసేందుకే యిలా వచ్చామని ఆ కాలేజీ కుర్రాళ్ళలో ఒక కుర్రాడు ఎంతో ఆవేశంగా చెప్పాడు అక్కడ వున్న వాళ్ళందరికీను

హోటల్ ఆస్థి నాశనం చేస్తే విద్యార్థులకుగాని పని చేసే సర్వర్లకు ఏలాటి లాభం రాదని, కాని యజమాని రాఘవరావు మాత్రం నెత్తిన చెంగెట్టుకుని పోవాలని తమ విధ్వంసక ప్రయత్నాలు మాని, తిరిగి వెళ్ళండని పెద్దలు చెప్పినా ఒక్కో విద్యార్థి ఒక్కో రకంగా తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు

కడకు మానర్‌లెస్ ఫెలోస్ అన్న ఆ సర్వరు తమ అందరి ముందు అపాలజీ' కోరాలని కోరితేగాని తాము అక్కణ్ణించి వెళ్ళే పరిస్థితి వుండదని విద్యార్థులందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు

రాఘవరావు సరేనన్నాడు తను ఆ సర్వరుతో 'అపాలజీ చెప్పిస్తానని విద్యార్థులను వచ్చిన ఆ పెద్ద మనుష్యులను అక్కడే వుండమని మురళి కోసం లోనికెళ్ళాడు



ఓ రెండు నిముషాల్లో తిరిగి వచ్చాడు రాఘవరావు ఆ సర్వర్ డ్యూటీలో లేడని యింటికి వెళ్ళాడని, మళ్ళీ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు వస్తాడని ఆ సమయానికి విద్యార్థులు వస్తే వారి ముందు అతడితో అపాలజీ చెప్పిస్తాననీ ఎంతో నమ్మకంగా ఆ విద్యార్థులకు నచ్చ చెప్పాడు రాఘవరావు మాధవరెడ్డి, సులేమాన్‌ఖాన్‌లు కూడ వారికి బరోసా యిచ్చారు రేపు రెండు గంటలకు తప్పకుండా వస్తామని. అపాలజీ చెప్పించకపోతే హోటల్ నామరూపాలు వుండవని కౌంటర్ మీద గుద్ది గుద్ది చెప్పి వెళ్ళిపోయారు ఆ విద్యార్థులు పోతూ పోతూ ఓ విద్యార్థి ఓ రాయి తీసి హోటల్ రాఘవ బోర్డు మీద విసరబోతే గురి తప్పి మాధవరెడ్డి ఎరువుల కొట్టుపై వుండే నియోన్ల లైట్లతో వెలిగే ఓ ఎరువుల కంపెనీ అడ్వర్టయిజుమెంటు మీద పడింది కుప్పలా పడ్డాయి గాజు ముక్కలు మాధవరెడ్డి తిట్టిన తిట్టు తిట్టకుండా ఆ విద్యార్థుల్ని అరగంటసేపు ఏకధాటిగా తిట్టిపోశాడు

రాఘవరావు ఆ రోజు హోటల్ కట్టివేశాడు సర్వర్లనుగాని, క్లీనర్లనుగాని వంట వాళ్ళనుగాని హోటల్లోనే బంధించేశాడు బయటకు వెళ్తే ఏ గొడవ జరుగుతుందోనని భయపడి, రాఘవరావు

మురళి, విద్యార్థులకు 'అపాలజీ' చెప్పే ప్రసక్తే లేదని ఏ తప్పు చేయకుండా తమను దోషులుగా చూడడం చాల బాధాకరమైన విషయం అని తమ అభిప్రాయాన్ని నిక్కచ్చిగా తెలిపారు హోటల్లో పని చేసే వాళ్ళందరూనూ రాఘవరావుకు ఏం చేయాలో తోచక నెత్తిన చేతులెట్టి కూలబడ్డాడు తనుకూడ యింటికి వెళ్ళకుండా, హోటల్‌కు కాపలా కాశాడు

రాత్రి సద్దుమణిగాక మురళిని పిలిపించాడు రాఘవరావు

"చూడు! మురళీ! నీవు ఆ విద్యార్థులకు 'అపాలజీ' చెప్తావనే నమ్మకంతోనే, వాళ్ళను రేపు రమ్మన్నాను పరిస్థితి ఎలా మారుతుందోనని, నీవు లోన వున్నా, నీవు, డ్యూటీలో లేవని చెప్పి, వాళ్ళని తిప్పి పంపించాను వాళ్ళ ముందు రేపు నీవు అపాలజీ చెప్పలేదనుకో, నా హోటల్ నాశనమవుతుంది నా బతుకు నాశనమవుతుంది ఎన్నో వ్యాపారాలు చేసి, నష్టపోయిన నేను, ఈ హోటల్ వ్యాపారంలో ఓ ఏడాదిగా స్థిమిత పడ్డాను నేను చేసిన అప్పులు యింకా తీరలేదు ఏలాంటి సమస్యలకు తావీయకుండా నీవు 'అపాలజీ' చెప్పేయడం మంచిది అలా కాదు నేనేం తప్పు చేయలేదు ఎందుకు చెప్పాలనుకుంటే మాత్రం యీ రాత్రికే యిక్కణ్ణుంచి వెళ్ళిపో నీకీయవలసిన జీతం గాకుండా మరో వంద రూపాయలు ముట్ట చెప్తాను ఆలోచించుకో? ఎంతో అనునయంగా, పరిస్థితులన్నీ వివరిస్తూ చెప్పాడు రాఘవరావు

క్షమించండి నా ప్రవర్తన వల్ల యింత గొడవ, రభస జరుగుతుందనుకోలేదు అదీగాక

# కవితా నివాళి

నీకు రక్షణ గూర్చవలసిన
నీ భద్రతా దళ కింకరులే
నిన్ను కాల్చి నేలకు కూల్చిన
నిస్తుల దుఃఖ వార్తను విన్న
సకల భారత ప్రజానీకం
స్తంభించిపోయి ఒక్క క్షణం
కలగి కలగి కన్నీరు కురిసి
వల వల యేడ్చింది క్రుంగింది.
కనుల కట్టు నీ లేని లోటు
జనుల యెదల నీకున్న చోటు
నీదు నిర్మల జలనిధి పోటు
ఎదను కుదిపి కంపింప...
సంస్కార మింత లేక దుష్ట
శబ్దాల నాడు నిను తిట్టిన
నాయక స్వాములు నేడు నిను
అభిమతించు తీరు వీక్షింప,
దేశం రాజకీయ రంగం
తేపకు రంగు పూత మార్చే
సంచలన మాయా (వి) రూప
జగత్తుగ గోచరిస్తున్నది
ఈ రంగుల రాజకీయాల
ఏల్బడి నుండి మము రక్షించు
నీ యాత్మ శక్తికి కర్పూర
నివాళి చేకొమ్ము! ఇందిరా!

—జ్యోతి

## అపాలజీ

మాలాంటి జీవితాల్లో 'అపాలజీ'కు కూడ యింత విలువ వుంటుందని మొదటిసారిగా తెలుసుకున్నారు మీరు మాలాంటి పని వాళ్ళపై చూపిస్తున్న ఆప్యాయతకు, ఆదరణకు ఎంతో ఋణపడి ఉన్నాం మా వల్ల మీకు అన్యాయం జరిగితే భగవంతుడు కూడ మమ్మల్ని క్షమించలేడు మేము తినేది మీ తిండి, కట్టేది మీ బట్ట మీరు చెప్పినట్లే వింటాను ఆ విద్యార్థులకు 'అపాలజీ' కాదు, వాళ్ళ కాళ్ళు పట్టుకుని మా తప్పు క్షమించండని కోరుకుంటాను మీరు నిశ్చింతగా వుండొచ్చు ." అంటూంటే మురళి కంఠం వణికింది

రాఘవరావు చలించాడు మురళి శిరస్సు మీద తన కుడి చేయిని వుంచి ప్రేమతో నిమిరాడు

తప్పు నీది కాదు మురళీ! అయినా అది మనందరి బ్రతుకుల్ని శాసిస్తోంది చూడు! మన వాళ్ళందరికి నచ్చ చెప్పి, రేపు ఎలాంటి గొడవలు రాకుండా చూసే బాధ్యత కూడ నీదే!

అలాగేనండీ! అంటూ మురళి, రాఘవరావు దగ్గర శెలవు తీసుకున్నాడు

అమ్మయ్య! అంటూ హాయిగా వూపిరి పీల్చాడు రాఘవరావు

ఆ రాత్రే మురళి తన తోటి పని వాళ్ళందరితో ముచ్చటించాడు రాఘవరావు పరిస్థితి చెప్పాడు తను 'అపాలజీ' చెప్పకపోతే జరగబోయే పరిణామాల్ని వివరించాడు విద్యార్థులు హోటల్ని నాశనం చేస్తే, హోటల్ మూతబడి, తమలాంటి బ్రతుకులు రోడ్డున పడతాయని తినేందుకు తిండి కూడ దొరకదని, తను అన్నీ ఆలోచించుకొనే ఆ విద్యార్థులకు 'అపాలజీ' చెప్పేందుకే నిశ్చయించుకున్నానని చెప్పాడు పోనీ తను అలా చెప్పేందుకు వీల్లేదంటే యీ రాత్రికే తను ఎక్కడికైనా వెళ్ళిపోతానని చెప్పాడు మురళి తమ పనియందు గౌరవం గల కొద్దిమంది వ్యక్తిత్వాన్ని గురించి పదే పదే మాట్లాడారేగాని చిట్టచివరకు మురళి అభిప్రాయానికి తల ఒగ్గారు నిరుద్యోగమంటే అందరికీ భయమే . ఆ రాత్రి అలా గడిచిపోయింది

ఉదయం మళ్ళీ హోటల్ తెరవబడింది మళ్ళీ మామూలే! రద్దీ ఎక్కువగానే వుంది నిన్నటి సంఘటన గురించి చాలమంది 'కస్టమర్లు' రాఘవరావును అడుగుతూంటే ఏదో కప్పదాటుగా జవాబు చెప్తూ తప్పించుకుంటున్నాడు

మురళి మనస్సు ఎక్కడో వుంది ఏదో యాంత్రికంగా పని చేస్తున్నాడు కాని ఏవో ఆలోచనలతో కొట్టుకులాడుతున్నాడు

గంటలు గడిచాయి మధ్యాహ్నం ఒంటిగంట దాటాక హోటల్ వాతావరణంలో గొప్ప మార్పు వచ్చింది గాలి స్థంభించినట్టు అదో సీరియస్‌నెస్ రద్దీ కూడ తగ్గింది

రాఘవరావు పదే పదే వాల్‌క్లాక్ వైపు చూస్తున్నాడు . ఇంకో పది నిముషాల్లో వాల్ క్లాక్ రెండు గంటలు చూపించింది కొట్టిన ఐదు నిముషాల్లో నిన్నటి విద్యార్థులు ఎంతో హడావిడిగా ప్రవేశించారు.

టేబిల్ ముందున్న సీట్లను ఆక్రమించారు నిన్నటి గుంపు కన్న రెట్టింపుగా వచ్చారు తాము రాకపోతే తమ పెద్దరికానికి ఎక్కడ మసి బూస్తారోనని, తిట్టుకుంటూనే మాధవరెడ్డితో పాటు సులేమాన్‌ఖాన్ కూడ వచ్చి కూచున్నారు అందర్నీ ఆహ్వానిస్తూ, కాఫీలు 'సర్వ్' చేయించాడు రాఘవరావు విద్యార్థులు కాఫీలు తాగుతూనే తమలో తాము ముచ్చటించుకుంటున్నారు కాని వాళ్ళు మాత్రం దృఢ నిశ్చయంతో వచ్చినట్టు అవుపించారు కాని వాళ్ళ చేతుల్లో లాఠీలు మాత్రం లేవు

# అపాలజీ

రామవరావుకు ఎంతో బాధ కలిగింది ఓ సర్వర్'తో 'అపాలజీ చెప్పించుకోడానికీ ఎంతో తమ విలువైన కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారు యీ విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, చెమటోడ్చి సంపాదించి, పంపే డబ్బుతో ప్రవర్తనా నియమావళిని ధిక్కరించి, లక్ష్య సాధనమైన చదువు ను చతికిలపరిచి, సంఘ శ్రేయస్సును మరచి, ముళ్ల బాటలో నడుస్తున్న యీ విద్యార్థులను ఎవరు రక్షించాలి? వీరి మేదస్సును పదును పెట్టి, సక్రమమైన రాచబాటలో నడిపించి, దేశ అభ్యుదయానికి, ప్రగతి పదంలోనికి ఎవరు దారి చూపిస్తారు ? ఎవరో రావాలి అంతదాకా యీ తపన తప్పదు రాఘవరావు గుండెల్లో విద్యార్థులపైన ఓ స్పందన కల్గించింది యీ వాతావరణమంతా!

ఎందుకైనా మంచిదని ముందువైపు షట్టర్ను వేయించాడు రామవరావు

డియర్ ఫ్రండ్స్ అంటూ ఓ మూల నుండి గంబీరంగా వినపడేసరికి అందరూ అంటు వైపు తలెత్తి చూశారు ఎదురుగ్గా మురళి ఇంగ్లీషు లో తన ప్రసంగం మొదలెట్టేసరికి అందరూ నివ్వెరపోయారు


మిమ్మల్ని యిలా కల్సుకుంటున్నందులకు నాకెంతో సంతోషంగా వుంది మిమ్మల్ని రోజూ నాకర్తవ్య నిర్వహణలో కల్సుకోవడం వేరు ఈ రోజుకు ప్రత్యేకమైన విలువ వుంది అపాలజీ చెప్పాలని మీరందరూ నన్ను పట్టుబట్టారు నేను తప్పు చేయలేదని అపాలజీ' చెప్పే ముందు కొన్ని విషయాల్ని మీకు మనవి చేస్తాను సావకాశంగా వినండి

మురళి యింగ్లీషు వాగ్ధాటికి నోరెళ్లబెట్టారు విద్యార్థులు

అప్పుడు నేను 'ఆంధ్రా యూనివర్శిటీ లో ఎంతో కష్టపడి చదువుతూ యూనివర్శిటీకే ప్రదముడిగా రావాలని దీక్షతో, అహర్నిశలూ పాటు పడేవాణ్ని అప్పుడో విషయం జరిగింది క్షమించండి ఆ విషయమేమిటో చెప్పే ముందు నా ఆర్థిక పరిస్థితి చెప్పడం మంచిది నేను ఆర్థికంగా బలహీనుణ్ని మాకు ఏలాటి ఆస్తిపాస్తులూ లేవు మా నాన్నగారు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఓ గుమాస్తా చాలీ చాలని జీతం నాకు యిద్దరు చెల్లెళ్ళు పెద్ద వాణ్ని కావటం వల్ల చదువులో మంచి ఏకాగ్రత ఉత్సుకత చూపించడంవల్ల, మా నాన్నగారు ఎంతో శ్రద్ధ తీసుకుని ఆర్థిక బాదల్ని తట్టుకుని నన్ను బి ఏ చదివించారు బి ఏ పాసయ్యాక ఏధైనా వుద్యోగం చూసుకుని, మా నాన్నగారికి ఆర్థికంగా సాయపడుదామంటే మా నాన్నగారు ఒప్పుకోలేదు బి ఏ ఫస్ట్ క్లాసులో పాసయ్యావు కాబట్టి ఎం ఏ చదవాల్సిందేనని పట్టుబట్టారు శత విధాల మా నాన్నగారి ఆశయాల్ని తుంచి వేద్దామనుకొనేలోపుగా, నాకు ఆంధ్రా యూనివర్శిటీలో ఎం ఏ లో సీటు దొరకడం బలవంతాన చేరిపోవడం జరిగింది మా అమ్మ, చెల్లెళ్ళు బట్టలు కుట్టి, విస్తళ్ళు కుట్టి, స్వసుఖాల్ని విడిచి డబ్బు కూడబెట్టి నాకు పంపేవారు అందుకని మా నాన్నగారు కూడ ట్యూషన్లు చెబుతూ, ఎంతో శ్రమిస్తూ నాకు డబ్బు పంపేవారు నా బవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు నా తల్లిదండ్రులు నేను ఎం ఏ

చదువుతూనే ఎద్ద ఉద్యోగమొస్తుందని, మా కుటుంబం ఎంతో సుఖపడుతుందని భావించారు నేను కూడ బాగా చదువుతూ, ప్రొఫసర్లకు నేనంటే మంచి అబిప్రాయాన్ని కలించాను అప్పుడు ఇందాక మీతో అన్న విషయం జరిగింది మా స్టాటిస్టిక్స్ ప్రొపెసర్‌గారు వుండే వారు నాకు ఏ ప్రాబ్లమ్ తెలియకపోయినా, వాళ్లింటికి వెళ్లి తెలుసుకునేవాణ్ని నా తెలివితేటల్ని ఎంతో మెచ్చుకుంటూ మిగతా విద్యార్థులకు ప్రతిసారీ నన్నో ఉదాహరణగా చూపించేవాడు అది చాల మంది నా సాటి విద్యార్థులకు కన్నెర్రగా వుండేది నా ఆర్థిక బలహీనతను ఆసరాగా తీసుకుని ఏదో రకంగా నన్ను ఎగతాళి చేస్తూ మానసికంగా హింసించేవారు నా లక్ష్య సాధనకై వీటన్నిటిని ఖాతరు చేసేవాణ్ని కాదు ఆ ప్రొపెసర్‌గారికి ఓ అమ్మాయి ప్రివియస్ చదివేది అమ్మాయి అందమైంది హుషారైంది కూడాను ప్రొపెసర్‌గారింటికి అప్పుడప్పుడు వెళ్తుండడం వల్ల ఆ అమ్మాయికి తెలియని పాఠాలు ఏవైనా వుంటే నన్ను అడిగి తెలుసుకునేది అదే మా యిద్దరి మద్య కొంచెం పరిచయం పెరిగింది కాని చనువు పెరగలేదని మీరు గమనించాలి మా మీదున్న అసూయతో కొందరు నా సహ విద్యార్థులు మా పరిచయాన్ని పెడార్థంగా తీసుకుని నేను రాసినట్లు ఓ ప్రేమలేఖను సృష్టించి ఆ అమ్మాయి చేతికి అందేలా చేశారు ఆ అమ్మాయి నిజా నిజాలు గ్రహించకుండా, నాపై కోపంతో వాళ్ల నాన్నగారిక తాపీగా అందించింది ఆ ప్రొపెసర్ కూడ ఏదీ ఆలోచించకుండా, మూర్ఖంగా ప్రిన్సిపాల్ కు యిచ్చాడు ప్రిన్సిపాల్ వుగ్రుడయ్యాడు వెంటనే డిస్మిస్ చేస్తానన్నాడే కాని నా చదువు, తెలివితేటలు అతనికి కళ్లెం వేశాయి ఓ మంచి విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తే బావుండదని, ఆలోచించి, క్రమశిక్షణకు లొంగేలా ఆ అమ్మాయికి అపాలజీ చెప్పమన్నాడు చెప్పితే క్షమిస్తానని లేకపోతే తప్పకుండా కాలేజీ నుండి డిస్మిస్ చేస్తానని బెదిరించాడు నేనేం తప్పు చేయలేదు ఆ వుత్తరాన్ని నేను రాయలేదు అని పలుమార్లు చెప్పానే గాని 'అపాలజీ మాత్రం చెప్పనన్నాను చేయని తప్పుకు నాకెందుకు శిక్ష? శిక్ష పడినా దాన్ని శిరసావహించేందుకు నేను సిద్ధంగా వున్నానే తప్ప, చేయని నేరానిక మాత్రం నేను తల ఒగ్గలేకపోయాను ప్రిన్సిపాల్‌ను ఎంతో వేడుకుని ఆ వుత్తరం ఎవరు రాశారో దర్యాప్తు చేయమని చెప్పినా పలితం లేకపోయింది విది నాకు ఎదురైంది ఎం ఏ లేకపోతే బి ఏ తోనైనా ఉద్యోగాన్ని సంపాదించుకోలేనా అనే మొండి ధైర్యంతో యూనివర్శిటి నుండి బయట పడ్డాను అనేకంటే బయటకు గెంటబడ్డాను అదీ బలవంతంగా అంటే సమంజసమేమో? ఈ సంగతి విన్నాక నాన్నగారి ఆరోగ్యం పాడయింది ఎన్ని మందులు ఎంత మంది డాక్టర్లు లాబం లేకపోయింది ఆ రోజున యింకో క్షణంలో కన్ను మూస్తారనగా మురళీ! నివు తప్పు చేయలేదు చేయవని కూడ నాకు తెలుసు కాని మనమంతా విధి వంచితులం నాయనా? మీ తల్లిని చెల్లెళ్లను ఎలా కాపాడుకుంటావో ఏమో? అంటూ నా చేతుల్ని తన చేతుల్లోకి తిసుకుని ఎంతో ఆప్యాయతతో నిమురుతూనే కళ్ళు మూశారు మా నాన్న నా బతుకు చిన్నాభిన్నమయిపోయింది నేను ఏదో పెద్ద చదువు చదివి పెద్ద ఉద్యోగాన్ని చేసి, ఆర్థికంగా మా కుటుంబాన్ని ఎంతో ఆదుకుంటానని మానాన్న

**బొబ్బిలి లయన్స్‌క్లబ్‌వారి అధ్వర్యంలో రామభద్రపురం పశువుల ఆసుపత్రిలో పాడి పశువులలో గర్భాశయ వ్యాధి నివారణ చికిత్సా శిబిరం నిర్వహించిన సందర్భంగా పాల్గొన్న బొబ్బిలి లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీ టి ధనుంజయరావు, డా నారాయణమూర్తి, డా రాఘవేంద్రరావు, శ్రీ ఎం ఆర్ షా ప్రభృతులని చిత్రంలో చూడవచ్చు**



అమ్మ కలలు ఏమయ్యాయి ? ఎన్నో ఉద్యోగాలకు ప్రయత్నించి, ఎన్నో యింటర్వ్యూలకు హాజరయి, ఓడిపోయి యీనాడు యిలా 'సర్వర్'గా బ్రతుకుతున్నానంటే ఏమిటా కారణం? ఆ రోజు 'అపాలజీ' చెప్పి వుంటే నా బ్రతుకు యిలా మోడువోయేదా చెప్పండి అప్పుడు అదో అహం గర్వం ఏం మనం బతకలేమా అనే మొండి ధైర్యం తెలియని వయస్సు పొంగు రుచి చూడని అనుభవాలు యిప్పుడు ఈ జీవిత పాఠాన్ని నేర్పాయి అప్పుడు 'అపాలజీ'ను చెప్పించలేకపోయాయి ఇదంతా పూర్వ కథ ఫ్రెండ్స్!

ప్రస్తుతానికి వస్తాను మీరందరూ నేను 'అపాలజీ' చెప్పాలంటున్నారు చెప్తాను కూడాను అయినా 'తప్పు' ఆరోజు చేయలేదు ఈ రోజు కూడ చేయలేదు నేను 'అపాలజీ' చెప్పకపోతే మాత్రం యీ పాటి బ్రతుకుతెరువు కూడ పోతుంది రోడ్లమ్మట అడుక్కు తినాలి దానిక్కూడ ఎంత పోటీ వుందో తెలుసుకదా? ఈ 'సర్వర్' వుద్యోగం చేస్తూ ఏదో కొంత మిగిల్చిన డబ్బును మా అమ్మకు పంపుతూ, ఏదో దూరంలో వుద్యోగం చేస్తున్నాడనే భ్రమను కల్గించిన నేను, మళ్ళీ నిరుద్యోగిగా బతకాలా? నిరుద్యోగంకన్నా హేయమైంది లేదు ప్రపంచంలో అనుభవ పూర్వకంగా చెప్తున్నా ఫ్రెండ్స్ ! నాకూ వ్యక్తిత్వం వుంది అయినా దాన్ని చంపుకుంటున్నాను ఎందుకో తెలుసా? ఆకలి బాధతో నన్ను నా కుటుంబాన్ని రక్షించుకోవడానికి! ఇదే రాఘవరావుగారు అంటే మా ప్రొప్రయిటర్గారు ఆర్నెల్ల క్రితం నేను ఆకలికి తట్టుకోలేక, శోష వచ్చి పడిపోతే, నన్ను లేవదీసి, నా పరిస్థితి గ్రహించి, మానవత్వంతో నన్ను చేరదీసి, యీ హోటల్లో 'సర్వర్'గా వుంచుకున్నారు అయితే ఈ రోజు మీ అందరికీ 'అపాలజీ' చెప్పకపోతే, వారి హోటల్ సర్వ నాశనమవుతుంది మా అందరి బతుకులు బజార్న పడతాయి అప్పుడు నా బతుకు ఏమి కావాలి? నా తల్లి, చెల్లెళ్ళు ఏమవుతారు? ఈ రాఘవరావుగారు ఎంత ఆర్థికంగా నష్ట పడతారు? నా తోటి సర్వర్లు, క్లీనర్లు మిగతా అందరూ పిచ్చి కుక్కల్లా తిరుగుతారు అందుకనే మీకు 'అపాలజీ' చెప్తాను అంటూ మురళి ఎంతో ఆర్ద్రతగా చెప్తున్నాడు నిశ్శబ్దమైన వాతావరణం ఫ్యాన్ల రొద తప్ప

స్టాపిట్! మై డియర్ ఫ్రెండ్! నేను చెప్పాలి క్షమాపణ మీరు కాదు ' అంటూ వేగంగా ముందుకొచ్చాడు కర్చీఫ్ విద్యార్థి వచ్చి మురళిని కౌగలించుకుని, ఆప్యాయత వుట్టిపడుతున్నట్లు చేతుల్ని కలిపాడు సాదరంతో అంతవరకు ఎంతో భారంగా మురళి కథ వింటున్న విద్యార్థులలో చలనం వచ్చింది అందరూ మురళి అనుభవాల్ని విని కరిగిపోయారు ఒక్కొక్కరే వచ్చి మురళిని గౌరవంగా స్పృశించారు రాఘవరావు, మాధవరెడ్డి, సులేమాన్ఖాన్ మురళిని దీవించారు 'షట్టర్స్' తెరవబడ్డాయి మరోసారి విద్యార్థులందరికీ కాఫీలు సర్వ్ చేశారు విద్యార్థులు మురళి, రాఘవరావు దగ్గర శెలవు తీసుకుని వెళ్ళిపోతున్నారు మురళి తన జేబులోంచి తెల్లటి మల్లెపూవులాంటి కర్చీఫ్ తీసి ఆ కర్చీఫ్ విద్యార్థికి అందజేశాడు ఆ విద్యార్థి ఎంతో సంబరంగా దాన్ని చూసుకుంటూంటే యింకో జేబు నుండి నిన్నటి కథకు మూలమైన కర్చీఫ్ను తీసి తన ముఖాన్ని మృదువుగా అద్దుకున్నాడు మురళి అర్థమయినట్లు స్వచ్ఛంగా నవ్వాడు ఆ విద్యార్థి విద్యార్థులు వెళ్ళిపోయారు వాళ్ళతోబాటు మాధవరెడ్డిను, సులేమాన్ ఖాన్ కూడాను

మురళీ! ఒక నిముషం ఇన్ని రోజులు నీకు చదువు రాదని ఏదో అమాయకుడని అనుకున్నాను ఇంత గొప్పవాడివని నాకు తెలియదు ఒక్క మాట చెప్పడానికి బాధపడుతున్నాను మురళీ! ఎం ఏ చదివిన వాడివి యిలా నా దగ్గర సర్వర్గా పని చేయడం నాకెంతో నామోషిగా వుంది పోనీ చదువుకు తగ్గట్టు వుద్యోగం యిచ్చి నా దగ్గర వుంచుకోవడానికా నా వ్యాపారమేమిటో నీకు తెలుసు నీ తెలివితేటల్ని కించపరచలేను అందుకని 'సర్వర్'గా నీవు పనికి రావు ఈ రోజుతో నీకు యీ ఉద్యోగం ఆఖరు నీకివ్వాల్సిన జీతంతో-బాటు యింకో రెండొందలిస్తాను బయటకు వెళ్ళి మంచి ఉద్యోగానికై ప్రయత్నం చెయ్యి అంటూ రాఘవరావు 'సీరియస్'గా వెళ్ళి కౌంటర్లో కూచున్నాడు

"భలేవారు సార్! బి ఏ లేదు ఎం ఏ లేదు! రాత్రి మీతో మాట్లాడి వెళ్ళాక, ఏం చేయాలో తెలియక అందులో నిద్రపట్టకపోతేను, ఓ మూల పడి వున్న ఓ తమిళ మ్యాగజైను కనపడింది సార్! మద్రాసులో కొన్నాళ్ళు వుండడం వల్ల తమిళం మాట్లాడ్డం, రాయడం నేర్చుకొన్నాను సార్! ఆ పుస్తకాన్ని తిప్పుతూంటే ఓ కథ కనపడింది సార్! ఆ కథను అంటే ప్రొఫెసర్గారమ్మాయి ప్రేమలేఖను, నా అవసరానికి, నాకు అన్వయించేలా అనుభవాల్ని మలుపుకుని, ఆ విద్యార్థులకు కథ చెప్పాను ఏమయితేనేం ప్రశాంతంగా గడిచింది కదండీ! అంటూ మురళి ఎంతో అమాయకంగా రాఘవరావు వైపు చూశాడు

రాఘవరావు మురళిని చూస్తూ వుక్కిరిబిక్కిరి అయాడు

నీవు చెప్పింది కథ అన్నమాట నేనుకూడ అప్పుడే అనుకున్నాను నీవు ఎం ఏ చదవటమేమిటని? అయినా నీ తెలివితేటలకు, సమయస్ఫూర్తికి మెచ్చుకోకుండా వుండలేకపోతున్నాను ఈ నెల నుండి యింకో ముప్పై రూపాయలు యింక్రిమెంటు కూడ యివ్వకుండా వుండలేకపోతున్నాను నీవిక వెళ్ళి యీ రోజుకు 'రెస్టు' తీసుకో! ఇంకో సంగతి రేపు కరెంటు ఆఫీసుకెళ్ళి బిల్లు కట్టి రావాలి !"

థ్యాంక్యూ సార్!' అంటూ ఎంతో సంతోషంగా మురళి అక్కణ్ణించి వెళ్ళిపోతుంటే రాఘవరావుకు ఒక సందేహం కలిగింది మురళి యింగ్లీషు ఎంత బాగా మాట్లాడాడు మరి ఏ చదువూ లేకుండా యింగ్లీషులో అంత ప్రావీణ్యం ఎలా సంపాదించాడు? పోనీద్దూ! తనకేందుకు? అవును మురళీ మాట్లాడుతూంటే మాధవరెడ్డి, సులేమాన్ఖాన్ ఎంత బాగా తలూపారు, తమకంతా అర్థమైనట్లు ..? తనకంటే ఏదో బొటాబొటిగా అర్థమైంది

మురళి తన గదిలోనికి వచ్చి నేల మీద కూలబడ్డాడు గదిలో ఎవరూ లేరు అమ్మ ఆరోగ్యం మరింత పాడయిందని మందులకని, యింట్లో ఖర్చులకని యింకో వంద రూపాయలు పంపమంటూ రెండో చెల్లెలు రాసిన ఉత్తరం మరోసారి చదువుకున్నాడు తన చదివిన ఎం ఏ, 'చదువు 'సర్వర్' వుద్యోగానిక్కూడ పనికి రాదంటోంది రాఘవరావు ముందు ఏదో తెలివిగా తప్పుకున్నాడు లేకపోతే?

ఒక్కసారిగా దుఃఖం గుండెల్లోంచి పొంగిపొరలింది గట్టిగా మరింత గట్టిగా భోరున ఏడ్చేశాడు మురళి □

